క్లుప్తంగా

నేటినుంచి ఇంటింటికీ వలంటీర్ కార్యక్రమం



నందిగామ టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో లబ్ధిపొందిన వారంతా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి చేరువయ్యేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం నుంచి వలంటీర్లు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ఐదేళ్లుగా జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అందించిన పథకాల వివరాలతో కూడిన లేఖను ఇంటింటికీ వెళ్లి అందజేస్తారని తెలిపారు. వలంటీర్‌లు నిర్వహించే డోర్ టు డోర్ కార్యక్రమంలో పార్టీ నాయకులు, బూత్ కన్వీనర్లు, గృహసారథులు కూడా భాగస్వాములు కావాలని కోరారు.

రోడ్డు పనుల ప్రారంభం



గౌరవరం(జగ్గయ్యపేట): మండలంలోని గౌరవరం ఎస్సీ శ్మశానవాటికకు వెళ్లే రోడ్డు నిర్మాణ పనులను సొసైటీ మాజీ చైర్మన్ సయ్యద్ బాలసైదా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలసైదా మాట్లాడుతూ రోడ్డు సరిగాలేక గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను విప్ సామినేని ఉదయభాను దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి రూ.10లక్షలు మంజూరు చేయించారన్నారు. ఈ నిధులతో పనులతో చేపట్టినట్లు వివరించారు. వైఎస్సార్ నాయకులు అన్నాబత్తుల శ్రీనివాసరావు, జగదీష్ పాల్గొన్నారు.

బోర్లు ప్రారంభం



కంచికచర్ల : ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛందసంస్థలు ముందుకు వచ్చి బోర్లు వేయించడం అభినందనీయమని వేములపల్లి సొసైటీ అధ్యక్షుడు కోదాటి రామకృష్ణ అన్నారు. పెండ్యాల, ఎస్.అమరవరంలో ఖమ్మం గ్రేస్ సర్వీస్ సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన బోర్లను శుక్రవారం ఆయన ప్రారంభించారు. పాస్టర్లు జి.జాన్‌బాబు, ఎస్.డానియేలు, ఎస్ థామస్, బి.ఆకుల, ఎ.జోసఫ్, పి.పాండురంగ పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత



జగ్గయ్యపేట అర్బన్: ఎరుకుల వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ ట్రైకార్ చైర్మన్ గుండా సురేంద్రబాబును విజయవాడలో గురువారం రాత్రి కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఎరుకులసేన సేవాసంఘం పేట పట్టణ అధ్యక్షుడు చదల మహేష్ తెలిపారు. పేటలోని సత్యనారాయణపురం స్మశానవాటికకు హద్దులు ఏర్పాటు చేసి, ప్రహరీ నిర్మించాలని కోరినట్లు వివరించారు. అనంతరం ప్రభుత్వం గిరిజనులకు చేసిన మేలులను వివరించే బ్రోచర్‌ను ఆవిష్కరించినట్లు తెలిపారు.

ఘనంగా మహిళా దినోత్సవం



నందిగామ: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కంచికచర్ల మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా న్యాయవాదులను ఘనంగా సత్కరించారు. పట్టణశివారులోని మరియనివాస్ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ప్రిన్సిపాల్ సిస్టర్ అనిత, హాస్టల్ ఇంచార్జి సిస్టర్ మేరీలను ఘనంగా సత్కరించారు.

హక్కులపై అవగాహన

కంచికచర్ల : స్థానిక మిక్ కాలేజీ ఆఫ్ టెక్నాలజీలో మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో మహిళల న్యాయపరమైన హక్కులపై శుక్రవారం సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సీనియర్ న్యాయవాది కె.నాగేశ్వరరావు పాల్గొని ర్యాగింగ్ చట్టంతోపాటు మహిళచట్టాలపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వంశీకిరణ్, బోధనేతర సిబ్బంది, పాల్గొన్నారు.

శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు

ముక్త్యాల(జగ్గయ్యపేట): మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని జగ్గయ్యపేట నియోజకవర్గంలోని శివాలయాలన్నీ శివనామస్మరణతో మార్మోగాయి. ముక్త్యాలలోని భవానీ ముక్తేశ్వరాలయం శివభక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచే ఏపీ, తెలంగాణా రాష్ట్రాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉత్తరవాహినిగా ప్రవహించే ఆలయసమీపంలోని కృష్ణానదిలో పుణ్యస్నానమాచరించి ముక్తేశ్వరునికి అభిషేకాలు, కుంకుమ, బిల్వార్చ పూజలు చేశారు. నదిలో నీరు తక్కువగా ఉండటంతో అధికారులు జల్లుస్నానాలకు ఏర్పాట్లు చేశారు. నదిలో పిండ ప్రదానాలతోపాటు వీర్ల కొలుపు, వీరభద్రుని సామాగ్రి, కృష్ణమ్మ పవిత్ర జలాలతో వారి ఆచారం ప్రకారం పూజలు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు, రెవెన్యూ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా నది వద్ద ప్రత్యేకంగా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశారు. ఆలయ ఈవో జయ ప్రకాష్‌బాబు, ఉత్సవాల ప్రత్యేకాధికారి హేమలతా దేవి, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో రమేష్ బాబు, డీపీఓ జయచంద్ర, సీఐ జానకిరామ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

శివదీక్షల విరమణ..

శివరాత్రి పండుగ సందర్భంగా 41రోజులపాటు దీక్షలో ఉన్న స్వాములు దీక్షలు విరమించారు. అర్చకులు వారణాసి సాంబశివరావు ప్రత్యేక పూజలు చేసి వారిచే దీక్ష విరమింపజేశారు.

భక్తుల సేవలో సంస్థలు..

శివరాత్రి మహోత్సవాలకు వచ్చిన భక్తులకు పలు ఫ్యాక్టరీల యాజమాన్యాలు మంచి నీటి ప్యాకెట్లు, పులిహోర పంపిణీ చేశాయి.కేసీపీ, రాజ్యలక్ష్మీ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాకెం ఫార్మా లిమిటెడ్, భగవాన్ సత్య సాయి, ఆనందసాయి నిలయం తదితర స్వచ్ఛంద సంస్థలు అల్పాహారం, మంచి నీటిని అందజేశాయి. పలు కళాశాలల విద్యార్థులు భక్తులకు వాలంటరీ సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కొహైన్స్ ప్రెసిడెంట్ ఎంఎస్ఎన్ రెడ్డి, కేసీపీ ప్రతినిధి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కోటిలింగాలలో స్వామివారికి అభిషేకం చేస్తున్న అర్చకుడు



ముక్తేశ్వరస్వామి దర్శనానికి బారులు తీరిన భక్తులు



పెనుగంచిప్రోలులో వీరబ్రహ్మేంద్రస్వామివారికి కల్యాణం జరిపిస్తున్న భక్తులు



జగ్గయ్యపేట పెద్దశివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

కిటకిటలాడిన కోటిలింగాల..

గ్రామ సమీపంలోని కోటిలింగ హరిహర మహాక్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. పంచముఖ అమృతలింగేశ్వరునికి దర్శనానికి తెల్లవారుజాము నుంచే భక్తులు క్యూకట్టారు. ఆలయంలోని ఉపాలయాలలో ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు. ఆలయ ఈవో బొగ్గవరపు రవీంద్రబాబు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

ముక్తేశ్వరుని సేవలో విప్ ఉదయభాను..

ముక్తేశ్వరస్వామి వారిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. విజయవాడ డీసీపీ కంచి శ్రీనివాసరావు, ఏసీపీ రవికిరణ్, క్రైం ఏసీపీ స్రవంతి తదితరులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

గురుధాంలో..

మహాశివరాత్రి సందర్భంగా బలుసుపాడులోని గురుధాం ఆశ్రమంలో తాత్వికుడు గెంటేల వెంకట రమణ దంపతులు శివపార్వతుల కల్యాణాన్ని శాస్త్రోక్తంగా కె.అగ్రహారంలోని ఓంకారేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారికి కల్యాణం జరిపించారు.

జగ్గయ్యపేట పట్టణంలో..

జగ్గయ్యపేట అర్బన్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి ఆలయం (పెద్దశివాలయం), పాలేటితీరాన ఉన్న అన్నపూర్ణసహిత కాశీవిశ్వేశ్వర ఆలయం(మఠం శివాలయం), నాగమయ్య బజార్‌లోని భ్రమరాంబ సహిత శ్రీనాగలింగేశ్వరస్వామి ఆలయం, చెరువుబజార్‌లోని మార్కెండేయ స్వామివారి ఆలయం, బంగారుపేటలోని శ్రీయోగీశ్వర ఆలయాల్లోని స్వామివార్లను పెద్దసంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. పెద్దశివాలయంలో ఆలయ స్థానాచార్యులు పిల్లలమర్రి నాగకృష్ణశర్మ ఆధ్వర్యంలో ప్రధానార్చకులు పల్లెకూన కేశవప్రసాద్ పర్యవేక్షణలో స్వామివారికి శాంతికల్యాణం,రాత్రివేళలో అన్నాభిషేకం, రుద్ర హోమం, రాత్రి 12గంటలకు లింగోద్భవ కాలంలో మహాకుంభహారతి, పూర్ణవారాభిషేకం, పూర్ణాహుతి నిర్వహించారు. మఠం శివాలయంలో అర్చకులు ఘట్టి సాయిశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకాలు, 21కేజీలతో అన్నాభిషేకం చేశారు. స్వామివారి కల్యాణం సందర్భంగా నగర ఊరేగింపు, తిరు కల్యాణోత్సవం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు.

వత్సవాయి మండలంలో..

వత్సవాయి : మహాశివరాత్రి పండగను పురస్కరించుకుని మండలంలోని శివాలయాలు శుక్రవారం భక్తులతో కిటకిటలాడాయి. లింగాలలోని రామలింగేశ్వరస్వామి, మక్కపేటలోని రామలింగేశ్వర, ద్వాదశజ్యోతిర్లింగ అయ్యప్ప ఆలయం, భీమవరంలోని కోనగిరి మల్లికార్జునస్వామి, ఇందుగపల్లిలోని శ్రీబాలకోటేశ్వరస్వామి ఆలయాలతోపాటు ఆయా గ్రామాల్లోని శివాలయాలకు భక్తులు తెల్లవారుజాము నుంచే పోటెత్తారు. స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పలువురు భక్తులు నదీ, మునేరు స్నానాలు చేసుకుని పెద్దలకు పిండప్రదానం చేశారు. లింగాల మునేటివద్ద జల్లుస్నానాలు ఏర్పాటు చేశారు. లింగాల, ఇందుగపల్లి, మక్కపేట ఆలయాల వద్ద భక్తులకు అన్నదానం చేశారు. స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.

పెనుగంచిప్రోలు మండలంలో..

పెనుగంచిప్రోలు: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని శివాలయాలు శుక్రవారం శివనామస్మరణతో మార్మోగాయి. ఆయా ఆలయాల్లో స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించారు. స్థానిక శ్రీస్వయంభూ శంభులింగేశ్వరస్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచే భక్తులు బారులుతీరారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరిపించారు. పెనుగంచిప్రోలులోని అంబికేశ్వరస్వామి, మునేరు పక్కన, నవాబుపేట, అనిగండ్లపాడుల్లోని శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి వారి ఆలయాల్లో శివరాత్రి సందర్భంగా రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. పెనుగంచిప్రోలు జమ్మిచెట్టు రామాలయంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. కల్యాణ పీటలపై విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు నంచర్ల గోపాచార్యులు దంపతులు కూర్చొన్నారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వీరులపాడు మండలంలో..

వీరులపాడు: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న శైవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజాము నుంచే భక్తులు శివాలయాలకు చేరుకుని స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని జుజ్జూరులో వేంచేసియున్న సోమేశ్వరస్వామి వారి ఆలయంలో ప్రధానార్చకుడు యనమదల ప్రసాద్‌శర్మ, సాయి ఆధ్వర్యంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. మహాశివరాత్రి పండుగ సందర్భంగా కులమతాలకతీతంగా ముస్లిం మహిళలు సైతం ఆలయాలకు వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

నరసింహారావుపాలెంలో..

మండలంలోని నరసింహారావుపాలెంలో వేంచేసియున్న బాలచాముండేశ్వరీ సహిత అమరలింగేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి పండుగ సందర్భంగా ప్రధానార్చకుడు కౌసిక్ నాగసాయిశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మంగళ స్నానాలు, రుద్రాభిషేకం నిర్వహించారు. రాత్రికి స్వామివారి శాంతి కల్యాణాన్ని ఘనంగా జరిపించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు శీలం రమణారెడ్డి, పచ్చాల కోటేశ్వరరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

భక్తుల కోసం ఉచితంగా ఆటోల ఏర్పాటు..

మండలంలోని దాములూరు కూడలిలో వేంచేసియున్న సంగమేశ్వర స్వామివారి ఆలయానికి వెళ్లే భక్తులకు ఇబ్బందులు లేకుండా వీరులపాడు ఎస్ఐ మహాలక్ష్మణుడు పల్లెంపల్లి గ్రామసమీపంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లోని రైతులతో మాట్లాడి వ్యవసాయ భూముల్లో పార్కింగ్ ఏర్పాటు చేశారు. స్వామివారి దర్శనానికి వెళ్లే వృద్ధులు, వికలాంగుల కోసం ఉచితంగా ఆటోలు ఏర్పాటు చేయడంతో భక్తులు హర్షం వ్యక్తంచేశారు.

కంచికచర్ల మండలంలో..

కంచికచర్ల : మహాశివరాత్రి సందర్భంగా కంచికచర్ల మండలంలోని శైవాలయాలన్నీ శివనామ స్మరణతో మార్మోగాయి. భక్తులు శుక్రవారం తెల్లవారుజాము నుంచే ఆలయాలకు చేరుకుని స్వామివార్లకు పూజలు చేశారు. స్థానిక శివసాయి క్షేత్రంలోని శివాలయంలో స్వామివారికి పూజలు చేశారు. మండలంలోని కీసర, పెండ్యాల, వేములపల్లి, మోగులూరు, కునికెనపాడు, మున్నలూరు, చెవిటికల్లు, పరిటాల, గొట్టుముక్కల తదితర గ్రామాల్లో శివాలయంలోని స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్న సమారాధన చేశారు.

చందర్లపాడు మండలంలో..

చందర్లపాడు(నందిగామ టౌన్): మండల ప్రజలు శివరాత్రి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వేకువ జాము నుంచే గ్రామాల్లోని శివాలయాలకు చేరుకుని పూజలు చేశారు. మండలంలోని కాండ్రపాడు పంచముఖేశ్వరస్వామి ఆలయంతోపాటు రామన్నపేటలోని ఓంకారేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు, నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పలు స్వచ్ఛందసంస్థల నిర్వాహకులు భక్తులకు మంచినీరు, మజ్జిగ, పులిహోర పంపిణీ చేశారు.



లింగాలలో జల్లు సాన్నాలు చేస్తున్న భక్తులు





పేట మఠంశివాలయం, నరసింహారావుపాలెంలో ప్రత్యేకాలంకరణలో స్వామి వార్లు





ముక్త్యాల, పెనుగంచిప్రోలుల్లో ప్రత్యేకాలకంరణలో స్వామివార్లు



కీసర శివశంకర ఆలయంలో లలితాదేవికి పూజలు చేస్తున్న అర్చకుడు

శివనామస్మరణతో మార్మోగిన కూడలి

నందిగామ: మహాశివరాత్రి పర్వదినాన్ని నందిగామ డివిజన్ ప్రజలు శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

నందిగామ మండలంలోని దాములూరు కూడలి సంగమేశ్వరస్వామి ఆలయానికి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే భారీగా తరలివచ్చిన భక్తులు పుణ్య స్నానాలాచరించి స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేయగా, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఉపనదుల తీరం వద్ద కొందరు భక్తులు వారి పితృదేవతలకు పిండప్రదానాలు చేశారు. భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ ప్రారంభించారు. సాయంత్రం వేళ ఆలయం వద్ద నిర్వహించిన పలు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు ...

కూడలి సంగమేశ్వరస్వామి వారిని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కె.శాంతి, విజయవాడ రూరల్ డిసిపి శ్రీనివాసరావు స్వామివారిని దర్శించుకోవడంతోపాటు తిరునాళ్ల సందర్భంగా ఏర్పాటు చేసిన పోలీసుబందోబస్తును పరిశీలించారు.



స్వామివారి దర్శనానికి వచ్చిన వీఐపీలను ఆలయ చైర్మన్ కనగాల వెంకటేశ్వరరావు, ఈవో భూపాల్ సత్కరించారు.

రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో:

నందిగామ పట్టణంలో వేంచేసియున్న శుకశ్యామలాంబ సమేత రామలింగేశ్వరస్వామి వారి ఆలయం శివరాత్రి పండుగ సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. పట్టణ శివారు పల్లగిరిగుట్టపై వేంచేసియున్న స్వయంభు శివలింగం వద్ద, మున్నేటి తీరంలో గల విజ్ఞాన నందీశ్వర ఆలయం, రాఘవాపురం, మాగల్లు, గోళ్ళమూడి, సోమవరం, దాములూరు, అడవిరావులపాడు, కంచెల, పెద్దవరం, అంబారుపేట గ్రామాల్లోని శివాలయాల్లో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు.



కూడలి సంగమేశ్వరుడి తిరునాళ్లలో మహిళల కోలాట ప్రదర్శన



ముక్త్యాల కృష్ణానది ఒడ్డున భక్తజన సందోహం



సంగమేశ్వరుడిని దర్శించుకునేందుకు వస్తున్న రూరల్ డీసీపీ శ్రీనివాసరావు, పోలీసు అధికారులు



ముక్త్యాలలో భక్తులకు పులిహోర పంపిణీ చేస్తున్న కోహైన్స్ యాజమాన్యం



కూడలిలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కె.రవిశంకర్, ఆలయ కమిటీ సభ్యులు

మాజీచైర్మన్ వెంకటాచలంకు ఘననివాళి

పాడె మోసిన విప్ ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్: పేట మున్సిపల్ మాజీ చైర్మన్ ముత్యాల వెంకటాచలం భౌతికకాయాన్ని పట్టణ ప్రముఖులు, నాయకులు శుక్రవారం సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక స్థానిక నకాశిబజారులోని వెంకటాచలం నివాసం వద్ద ఆయన భౌతికకాయాన్ని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ యువనాయకుడు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్, విమలాభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలాభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, షేక్ హఫీజున్నీసాఫిరోజ్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, మార్కెట్‌యార్డు చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, మున్సిపల్ కౌన్సిలర్లు, పలువురు అధికారులు, నాయకులు, కార్యకర్తలు సందర్శించి నివాళులర్పించారు.

అంతిమయాత్రలో పాల్గొన్న ఉదయభాను..

మున్సిపల్ మాజీ చైర్మన్ ముత్యాల వెంకటాచలం అంతిమయాత్రలో ప్రభుత విప్ సామినేని ఉదయభాను, సామినేని వెంకటకృష్ణ ప్రసాద్, నెడ్‌క్యాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్ పాల్గొన్నారు. వెంకటాచలం పాడెను మోశారు. అనంతరం విప్ ఉదయభాను మాట్లాడుతూ వైఎస్సార్ సీపీలో ఒక బలమైన నాయకునిగా ఎదిగిన ముత్యాల వెంకటాచలంకు ఎంతో భవిష్యత్ ఉన్నప్పటికీ ఇలా అకాల మృతిచెందడం బాధాకరమన్నారు. పట్టణాభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. వెంకటాచలం మృతి పార్టీకి తీరనిలోటని పేర్కొన్నారు.



వెంకటాచలం అంతిమయాత్రలో పాల్గొని పాడె మోస్తున్న విప్ ఉదయభాను, రవికుమార్

మహిళా టీచర్లకు సత్కారం

వత్సవాయి : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వత్సవాయిలోని ఎమ్మార్సీ భవనంలో పీఆర్టీయూ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఎంఈవో ఎల్.నాగరాజు మాట్లాడుతూ మహిళలకు అండగా నిలవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తుచేశారు. పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు అడ్డంకి సుధాకర్,ఒరుగు శ్రీనివాసరావు, హెచ్ఎంలు అశోక్‌కుమార్, జ్యోతి, కేవీ శ్రీనివాసరావు, కె.లక్ష్మి, నాగలక్ష్మి, కె.వెంకటరెడ్డి, నజీర్, అనితశ్రీ పాల్గొన్నారు.

11న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

జగ్గయ్యపేట అర్బన్ : పేట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 11వతేదీ ఉదయం 11గంటలకు కౌన్సిల్ మీటింగ్ హాలులో జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌన్సిలర్లు, ఎక్స్–అఫిషియో సభ్యులంతా హాజరుకావాలని ఆయన కోరారు.

వైద్యరంగంలో సువర్ణాధ్యాయం

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

చందర్లపాడు(నందిగామ టౌన్): ఆరోగ్యశ్రీ కింద పేదలకు రూ.25లక్షల వరకు ఉచితంగా వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవడం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యరంగంలో సువర్ణాధ్యాయానికి శ్రీకారం చుట్టారని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. చందర్లపాడు మండలంలోని చింతలపాడులో శుక్రవారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించారు. వారి యోగక్షేమాలతోపాటు సమస్యలను అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న ఆయా సంక్షేమ పథకాల అమలు తేదీలతో కూడిన క్యాలెండర్‌ను గ్రామస్తులకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకంలో వైద్యసేవల పెంపుతోపాటు రాష్ట్రంలో 17 వైద్య కళాశాలల నిర్మాణం చేపట్టడం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమైందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో అందని ద్రాక్షలా ఉన్న వైద్యసేవలను విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా ప్రజల ఇళ్ల ముంగిటకు తీసుకువచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యమంత్రి జగనన్నకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచి షేక్ జానీ, నాయకులు కామా ఆశిబాబు, వైఎస్ఎన్ ప్రసాద్, వలంటీర్‌లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



చింతలపాడు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

వైఎస్సార్ సీపీలో 30కుటుంబాలు చేరిక



ముక్త్యాల(జగ్గయ్యపేట): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పేర్కొన్నారు. గ్రామంలోని టీడీపీకి చెందిన 30 కుటుంబాలవారు ఆపార్టీని వీడి గురువారం రాత్రి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. విప్ ఉదయభాను వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు. ముక్త్యాల నాంచారమ్మ ఆలయ నిర్మాణానికి టీటీడీ ద్వారా నిధులు మంజూరుకు కృషి చేస్తానని వివరించారు. వైఎస్సార్ సీపీలో చేరినవారిలో వీడిబేరోతుల వెంకటేశ్వర్లు, మేడా శ్రీనివాసరావు, దాసరి వీరబాబు, ఇసుక కొండ, బొజ్జగాని రాజు, గోపి, ప్రసాద్, ఏడుకొండలు, పాపమ్మ, బుచ్చమ్మలతోపాటు పలు కుటుంబాలవారు ఉన్నారు. సచివాలయ కన్వీనర్ సయ్యద్ షాఉద్దీన్, నాయకులు దాది బ్రహ్మం, దాది వెంకటనర్సయ్య, ఆకుల బాజీ తదితరులు పాల్గొన్నారు.